## అధ్యాయము 35

# ప్రత్యక్ష గుడారమును నిర్మించుటకు సిద్ధపాటులు

అధ్యాయము 35 నిర్గమకాండము పుస్తకములోని నూతన భాగమును మొదలుపెడుతుంది (అధ్యా. 35-40).[1] ఈ సమయానికి, ఇశ్రాయేలీయులు పాపం చేసారు, శిక్షించబడ్డారు మరియు పునరుద్ధరించబడ్డారు. రెండవసారి దేవుని ఆజ్ఞలను పొందుటకు మరో నలభై రోజులు మోషే పర్వతమునకు తిరిగి వెళ్లాడు. తిరిగి వచ్చిన పిమ్మట, మొదటి నలభై రోజుల తరువాత ఆయన వచ్చి ఏమి చేసాడో: సీనాయిపై ఆయన పొందుకున్న దేవుని ఆజ్ఞలను (అధ్యా. 25-31), ప్రత్యేకముగా ప్రత్యక్ష గుడారమునకు సంబంధిచిన నియమాలను తెలియజేయుటకు ఆయన ప్రజలను "ప్రోగుచేసెను." నిర్గమకాండము 35 మరియు 36లో ప్రత్యక్ష గుడారము నిర్మాణము కొరకు తాను పొందిన ఆదేశాలతో పాటుగా ప్రత్యక్ష గుడారమును నిర్మించుమని ఆజ్ఞాపించబడెను.

ప్రత్యక్ష గుడారముకు నిర్మాణమును గూర్చి మాటలు ప్రత్యక్ష గుడారమును నిర్మించుటకు ఇవ్వబడిన ఆదేశాలలో కూడా పునరావృతం చేయబడినవి గనుక, అనేకమంది పండితులు ఈ వాక్యభాగము మరొక రచయిత ద్వారా తరువాత అదనంగా జతపరచబడిందని చెప్తుంటారు. Umberto Cassuto దీనికి జవాబిస్తూ,

> అయితే, ప్రాచీన తూర్పు ప్రాంతాలలో పుస్తకాల కూర్పులో ఉపయోగించిన పద్ధతుల యొక్క అజ్ఞానము మీద ఈ భావన ఆధారపడి ఉంది. తూర్పు దేశాల యొక్క ప్రారంభ రచనల్లో దుర్గమును స్థాపించుట లేదా నిర్మించుట అను అంశాలు ఒక సాధారణీకరణమైన సాహిత్య వర్గంగా ఉన్నాయి; మరియు అట్టి వాక్యాలలో గుడారము యొక్క ప్రణాళికను గూర్చి ప్రతి చిన్న విషయమును తెలుపు దైవిక మాటను ఇచ్చుట, తరువాత దైవిక సంభాషణలో ఇవ్వబడిన అదే విధమైన పలుకులతో ఆ వివరణను మరలా చెప్పుట ద్వారా నిర్మాణ కథనమును ఇచ్చుట ఒక సామాన్యమైన పద్ధతి.[2]

గుడారమును నిర్మించవలసిన బాధ్యతను ఇశ్రాయేలీయులు చేపట్టుటకు సిద్ధపడుతుండగా, మోషే దేవుని హెచ్చరికలను (ఆజ్ఞలను) ఇశ్రాయేలీయులకు తెలియపరచుటకు వారిని ప్రోగుచేసెను. ఆ పనికి సంబంధించిన షరతులు ఏవనగా, విశ్రాంతి దినమున పనిచేయకూడదని దేవుడు అజ్ఞాపించెనని మోషే వారితో చెప్పెను

(35:1-3). నిర్మాణమునకు సంబంధించిన ముడిసరుకులను పొందుటకు, దేవుడు స్వతంత్రముగా అర్పణలను ఇశ్రాయేలీయుల యొద్దనుండి కోరుతున్నాడని ఆయన సూచించాడు (35:4-9). నిర్మించబడబోవు ప్రత్యక్ష గుడారమును యొక్క ప్రణాళికను గూర్చి సమీక్షార్థంగా చూపించాడు (35:10-19). ప్రజలు సహకారమును పొందుటకు (అర్పణలను ప్రోగుచేయుటకు) తాము కూడికొనియున్న స్థలమును విడచారు, తద్వారా నిర్మాణముకు సంబంధించిన ముడిసరుకు లభింస్తుంది (35:20-29). నిర్మాణము అధికారిగా బెసలేలును నియమించెను మరియు ఆయనకు సహకారిగా అహోలీయాబును నియమించెను (35:30-35).

## విశ్రాంతిదినమును గూర్చిన ఆజ్ఞ (35:1-3)

**[1]మోషే ఇశ్రాయేలీయుల సర్వసమాజమును పోగుచేసి - మీరు చేయునట్లు యెహోవా ఆజ్ఞాపించిన విధులేవనగా [2]ఆరు దినములు పనిచేయవలెను; ఏడవది మీకు పరిశుద్ధదినము. అది యెహోవా విశ్రాంతిదినము; దానిలో పనిచేయు ప్రతివాడును మరణశిక్షనొందును. [3]విశ్రాంతి దినమున మీరు మీ యింఢ్లలో ఎక్కడను అగ్ని రాజబెట్టకూడదని వారితో చెప్పెను.**

**వచనము 1.** దేవుని యొద్దనుండి పొందుకొన్న ఆజ్ఞలను ప్రకటించుటకు, **మోషే** ప్రజలందరినీ ప్రోగుచేసెను. **మీరు చేయునట్లు యెహోవా ఆజ్ఞాపించిన విధులేవనగా** అని చెప్పుట ప్రారంభించెను.

**వచనములు 2, 3.** మరలా, **విశ్రాంతి దినముకు** సంబంధించిన ఆజ్ఞలను ఆయన తెలియజేసెను. ఈ విధంగా, ఇశ్రాయేలీయులు విశ్రాంతి దినమును ఆచరించవలెనని నిర్గమకాండములో, ఆరవ మారు సూచించబడింది (16:4, 5, 23-29; 20:8-11; 23:10-12; 31:12-17; 34:21; 35:1-3). కనీసం, దేవుడిచ్చిన ఈ ఆజ్ఞను పాటించుటలోగల ప్రాముఖ్యతవలన అసలైన పాఠకులు ఆకర్షించబడియుంటారు. ఈ సందర్భంలో, ఇశ్రాయేలీయుల తదుపరి బాధ్యత ప్రత్యక్ష గుడారమును నిర్మించడం గనుక అది పునరావృతం చేయబడియుండవచ్చు. దేవుని గుడారమును నిర్మించుటకు చేసే పనిలో దేవుని ఆజ్ఞలను ఏమాత్రము ఉల్లంఘించకూడదని ప్రజలు జ్ఞాపకముంచుకొనవలసిన అవసరం ఉంది. వారు ప్రత్యక్ష గుడారమును నిర్మించుటకు కష్టపడి పనిచేయాలి, గానీ విశ్రాంతి దినమున ఎటువంటి పనిని చేయకూడదు.

విశ్రాంతి దినమును గూర్చిన ఆజ్ఞ, ఇశ్రాయేలీయుల తిరుగుబాటుకి ముందు, మోషే పర్వతము దిగి వచ్చేముందు ఇవ్వబడింది (31:12-17), మరియు మొదటి ఆజ్ఞ ఇశ్రాయేలీయుల పునరుద్ధరణ తరువాత, మోషే రెండవమారు పర్వతమును దిగివచ్చిన తరువాత ఇవ్వబడింది (35:1-3) గనుక అవి ప్రాముఖ్యంగా ఉన్నాయి. ఇశ్రాయేలీయుల విగ్రహారాధనను గూర్చిన కథ విశ్రాంతి దినముమను ఆజ్ఞను గూర్చి ఇవ్వబడిన రెండు వచనముల మధ్య చొప్పించబడింది.

35:2, 3లోగల ఉద్ఘాటన, రెండు సత్యాలను గూర్చి చెప్తుంది. మొదట, విశ్రాంతి దినము, అనగా **విశ్రాంతి దినమున . . . యింఢ్లలో ఎక్కడను అగ్ని రాజబెట్టకూడనంత**

పరిపూర్ణ విశ్రాంతి ఉండాలని చెప్పబడెను. “అగ్నిని రాజబెట్టకూడడం” అనునది ఒక ఉదాహరణగా చెప్పబడింది. “అగ్నిని రాజేయునంత చిన్నపనిని” కూడా విశ్రాంతి దినమున చేయుటకు అనుమతించబడలేదు. అందుచేత, ఏ ఇతర కార్యమైనా, అది ఎంత చిన్నదైనను సరే, అనుమతించబడలేదు.

రెండవది, విశ్రాంతిని దినమును పాటించకపోతే వచ్చు శిక్ష **మరణం** (31:14, 15 చూడండి). విశ్రాంతి దినమును పాటించకపోవడం మరణశిక్షార్ధమైన నేరము కాదని నేటి పాఠకులు ఊహించవచ్చు, ఆయన ఆజ్ఞలయెడల అవిధేయులుగా ప్రవర్తించు వారికి శిక్షను నిశ్చయించు హక్కు దేవునికి ఉన్నదని వారు జ్ఞాపకముంచుకుంటారు. స్పష్టంగా, దేవుని దృష్టిలో, విశ్రాంతి దినముకు విధేయత చూపక ఉల్లంఘించిన ఇశ్రాయేలీయుడు ఇతర దేవతను ఆరాధిస్తున్న వాడితో సమానం. ఏ విధంగా ప్రత్యక్ష గుడారము “పరిశుద్ధ స్థలం”గా ఉన్నదో విశ్రాంతి దినము “పరిశుద్ధ సమయం” అని Peter Enns చెప్పాడు.[3] దేవుడు పరిశుద్ధపరచిన సమయమైననూ లేదా స్థలముసైననూ ఎవరు అపవిత్రపరచకూడదు.

## ఒక విరాళము కొరకు పిలుపు (35:4-9)

**[4]మరియు మోషే ఇశ్రాయేలీయులైన సర్వసమాజముతో ఇట్లనెను - యెహోవా ఆజ్ఞాపించినదేమనగా - [5]మీరు మీలోనుండి యెహోవాకు అర్పణము పోగుచేయుడి. ఎట్లనగా బుద్ధిపుట్టిన ప్రతివాడు యెహోవా సేవనిమిత్తము బంగారు, వెండి, ఇత్తడి, [6]నీల ధూమ్ర రక్తవర్ణములు, సన్ననార మేకవెండ్రుకలు, ఎఱ్ఱరంగు వేసిన పొట్టేళ్ల తోళ్లు, సముద్రవత్సల తోళ్లు, తుమ్మకఱ్ఱ, [7-8]ప్రదీపమునకు తైలము, అభిషేకతైలమునకును పరిమళద్రవ్య ధూపమునకును సుగంధ సంభారములు, [9]ఏఫోదుకును పతకమునకును లేత పచ్చలును చెక్కు రత్నములును తీసికొని రావలెను.**

**వచనములు 4-9.** ఒక స్వచ్ఛంద అర్పణ కొరకు దేవుని యొక్క పిలుపునకు (25:1-7), ప్రజలు కూడికొనినప్పుడు, **మోషే సర్వసమాజముతో యెహోవా** ఒక స్వచ్ఛంద **అర్పణము** కొరకు దేనితోనైతే గుడారము నిర్మింపబడాలో ఆ సామాగ్రిని కోరెను. అవసరమైనవి ప్రశస్త లోహములు (**బంగారము, వెండి,** మరియు **ఇత్తడి**) మరియు వివిధ రకములైన వస్త్రములు (**సన్ననార, పొట్టేళ్ల తోళ్లు,** మరియు **సముద్రవత్సల తోళ్లు** కలిపి). ఆ జాబితాలో **తుమ్మకఱ్ఱ, తైలము, సుగంధ సంభారములు, ధూపము,** మరియు యాజక వస్త్రముల కొరకు ప్రశస్త **రత్నములు** చేరియుండెను (25:1-7 పై వ్యాఖ్యలు చూడుము). ఒక విరాళము కొరకు ఈ పిలుపు యొక్క ఫలితములు 35:21-29 మరియు 36:1-7లో నివేదించబడెను.

## మందిరము నిర్మాణము కొరకు ఒక పిలుపునిచ్చుట (35:10-19)

**[10]మరియు వివేక హృదయులందరు వచ్చి యెహోవా ఆజ్ఞాపించినవన్నియు చేయవలెను. [11]అవేవనగా మందిరము దాని గుడారము దాని పైకప్పు దాని కొలుకులు**

**దాని పలకలు దాని అడ్డకఱ్ఱలు దాని స్తంభములు దాని దిమ్మలు. [12]మందసము దాని మోతకఱ్ఱలు, కరుణాపీఠము కప్పు తెర, [13]బల్ల దాని మోతకఱ్ఱలు దాని ఉపకరణములన్నియు, సన్నిధి రొట్టెలు, [14]వెలుగుకొఱకు దీప వృక్షము దాని ఉపకరణములు దాని ప్రదీపములు, దీపములకు తైలము. [15]ధూపవేదిక దాని మోతకఱ్ఱలు, అభిషేకతైలము పరిమళద్రవ్య సంభారము, మందిరద్వారమునకు తెర. [16]దహన బలిపీఠము దానికి కలిగిన ఇత్తడి జల్లెడ దాని మోతకఱ్ఱలుదాని యుపకరణములన్నియు, గంగాళము దాని పీట [17]ఆవరణపు తెరలు దాని స్తంభములు వాటి దిమ్మలు ఆవరణ ద్వారమునకు తెర [18]మందిరమునకు మేకులు ఆవరణమునకు మేకులు వాటికి త్రాళ్లు [19]పరిశుద్ధస్థలములో సేవచేయుటకు సేవావస్త్రములు, అనగా యాజకుడైన అహరోనుకు ప్రతిష్ఠిత వస్త్రములు యాజకులగునట్లు అతని కుమారులకును వస్త్రములునవియే అనెను.**

**వచనము 10.** మోషే సర్వసమాజమును వారికి యెహోవాచే ఆదేశింపబడిన పనిని సాధించాలని సవాలు చేసెను. ఈ వచనములోని ప్రకటన మిగిలిన అధ్యాయమునకు మరియు తరువాత మూడు అధ్యాయములకు ఒక ఉపోద్ఘాతముగా పనిచేయును. **వివేక హృదయులందరు వచ్చి యెహోవా ఆజ్ఞాపించినవన్నియు** గుడారమునకు దాని నిర్మాణము కొరకు చేయవలెనని మోషే చెప్పెను. పదార్థాల సదుపాయము, నిర్మాణము కొరకు పనివారు ఒక స్వచ్ఛంద ఆధారపముపై సరఫరా చేయబడాలి. అసలైన నిర్మాణము చేయుట కొరకు పిలువబడినవారు “వివేక హృదయులైన” పనివారు. స్పష్టముగా, ఇశ్రాయేలీయులు వారికి కలిగిన సంపద నుండి తమకు నచ్చిన సామాగ్రిని విరాళముగా ఇచ్చుచుండగా, అలాగే వారు కూడా వారి సమయమును ఇచ్చి మరియు ఆ పనిని విజయవంతముగా పూర్తిచేయుట కొరకు వారి నైపుణ్యతలను కూడా ఉపయోగించవలెను. మందిరము నిర్మాణము తరువాత, నిర్గమకాండము ఇశ్రాయేలీయులు నిజముగా “యెహోవా మోషేకు ఆజ్ఞాపించినవన్నియు” చేసెనని చెప్పును (39:32, 42).

**వచనములు 11-19.** ఇక్కడ మోషే కేవలం యెహోవాకు అవసరమైనవన్నియు నిర్మించాలని మాత్రమే కాకుండా, అతడు దేవుడు వారిని ఏమి నిర్మించాలని కోరుకొనుచున్నాడో దానిని కూడా మరల సూచించెను. ఇశ్రాయేలీయులు తయారు చేయవలసిన వివిధ పదార్థముల జాబితా చేయుచు వచనములు 11 నుండి 19 వరకు మందిరము యొక్క అసలు నిర్మాణము ఖాతాను పరిచయము చేయును:

1. **మందిరము,** అనగా, **మందిరము** కూడా (35:11)
2. నిబంధన **మందసము** (35:12)
3. **కరుణా పీఠము** (35:12)
4. **కప్పు తెర** (35:12)
5. సన్నిధి రొట్టెల యొక్క**బల్ల** (35:13)
6. **దీపస్తంభము** (35:14)
7. **ధూపవేదిక** (35:15)

8. **అభిషేక తైలము మరియు పరిమళ ద్రవ్యధూపము** (35:15)
9. మందిర **ద్వారమున ద్వారమునకు తెర** (35:15)
10. **దహన బలిపీఠము** (35:16)
11. **ఆవరణము** (35:17, 18)
12. యాజకత్వ **వస్త్రములు** (35:19)

25 అధ్యాయము నుండి 31 వరకు ఈ వస్తువులన్నియు తయారుచేయుటకు మోషే పొందుకొనిన సూచనలను కలిగియుండును, మరియు 36 నుండి 39 అధ్యాయముల అవి ఎలా తయారు చేయబడెనో ఆ విషయము తెలియచెప్పును. 39:32-41 కలిపి ఆ పని ముగించబడినప్పుడు తయారుచేసిన సమగ్ర జాబితాతో కలిపి ఇశ్రాయేలు యెహోవాకు అవసరమైనవన్నియు చేసెనని ఈ వాక్యము వివరించును.

## స్వచ్ఛంద అర్పణము (35:20-29)

**[20]ఇశ్రాయేలీయుల సమాజమంతయు మోషే ఎదుట నుండి వెడలిపోయెను.**
**[21]తరువాత ఎవని హృదయము వాని రేపెనో, ఎవని మనస్సు వాని ప్రేరేపించెనో వారందరు వచ్చి, ప్రత్యక్షపు గుడారముయొక్క పని కొరకును దాని సమస్త సేవకొరకును ప్రతిష్ఠిత వస్త్రముల కొరకును యెహోవాకు అర్పణను తెచ్చిరి.**
**[22]స్త్రీలుగాని పురుషులుగాని యెవరెవరి హృదయములు వారిని ప్రేరేపించెనో వారందరు యెహోవాకు బంగారు అర్పించిన ప్రతివాడును ముక్కరలను, పోగులను, ఉంగరములను తావళములను, సమస్తవిధమైన బంగారు వస్తువులను తెచ్చిరి.**
**[23]మరియు నీల ధూమ్ర రక్తవర్ణములు, సన్ననార మేక వెండ్రుకలు, ఎఱ్ఱరంగు వేసిన పొట్టేళ్ల తోళ్లు, సముద్రవత్సల తోళ్లు, వీటిలో ఏవి యెవరి యొద్ద నుండెనో వారు వాటిని తెచ్చిరి.**
**[24]వెండిగాని యిత్తడిగాని ప్రతిష్ఠించిన ప్రతివాడును యెహోవాకు ఆ అర్పణము తెచ్చెను. ఆ సేవలో ఏ పనికైనను వచ్చు తుమ్మకఱ్ఱ యెవని యొద్దనుండెనో వాడు దాని తెచ్చెను.**
**[25]మరియు వివేక హృదయముగల స్త్రీలందరు తమ చేతులతో వడికి తాము వడికిన నీల ధూమ్ర రక్తవర్ణములుగల నూలును సన్ననార నూలును తెచ్చిరి.**
**[26]ఏ స్త్రీలు జ్ఞానహృదయము గలవారై ప్రేరేపింపబడిరో వారందరు మేకవెండ్రుకలనువడికిరి.**
**[27]ప్రధానులు ఏఫోదుకును పతకమునకును చెక్కు రత్నములను లేతపచ్చలను**
**[28]సుగంధద్రవ్యమును, దీపమునకును అభిషేక తైలమునకును పరిమళ ధూపమునకును తైలమును తెచ్చిరి.**
**[29]మోషే చేయవలెనని యెహోవా ఆజ్ఞాపించిన పనులన్నిటి కొరకు ఇశ్రాయేలీయులలో పురుషులేమి స్త్రీలేమి తెచ్చుటకు ఎవరి హృదయములు వారిని ప్రేరేపించెనో వారందరు మనఃపూర్వకముగా యెహోవాకు అర్పణములను తెచ్చిరి.**

**వచనము 20.** ఇమ్మని మోషే యొక్క పిలుపు ఫలితము ఒక ఉదారమైన విరాళము. మందిర నిర్మాణము దానము కొరకు చేసిన అభ్యర్థన వినిన తరువాత, ప్రజలు **మోషే ఎదుటనుండి వెడలిపోయెను.** సమాజమంతయు వెళ్లిపోయిన తరువాత

మరియు ప్రతి స్త్రీ లేక ప్రతి పురుషుడు వారి గుడారమునకు వెళ్లి అతడు లేక ఆమె ఏమి ఇవ్వగలరో దానిని కూర్చుకొనెను.

**వచనములు 21, 22.** ఇశ్రాయేలీయులు "మోషే ఎదుట నుండి వెడలిపోయిన" తరువాత, **వారందరు వచ్చి యెహోవాకు అర్పణను తెచ్చిరి.** హెబ్రీలో, వచనములు 21 మరియు 22 రెండు కూడా "మరియు వారు వచ్చి"తో (וַיָּבֹאוּ, *wayyabo'u)* ప్రారంభమగును. Cassuto ఆ భాష ఇశ్రాయేలీయుల స్పందన యొక్క స్పష్టతను సూచించును అని గుర్తించెను. అతడు, "మోషే సమాజముతో మాటలాడుట ముగించిన తరువాత వారు వారి బహుమతులను తీసికొని వచ్చుటకు వెడలిపోయెను, మరియు వెంటనే వారి అర్పణలతో తిరిగి వచ్చెను" అని వ్యాఖ్యానించెను.[4]

మోషే "బుద్ధిపుట్టిన ప్రతివాడును" (35:5) తీసికొని రావలెను అని చెప్పెను. అప్పుడు ఆ వాక్యము **ఎవని హృదయము వాని రేపెనో, ఎవని మనస్సు వాని ప్రేరేపించెనో** వారందరు ఈ అర్పణలు చేసెనని చెప్పును. అప్పుడు ఆ అర్పణలు మనఃపూర్వకముగా, స్వచ్ఛందముగా, ఉత్సాహముగా, బాహ్య ఒత్తిడుల వలనకాదుగాని ఆంతరంగిక ప్రేరణ ద్వారా ఇవ్వబడెను. ఒకవేళ ఎవరైనా పాత నిబంధన ధర్మశాస్త్రము బాహ్యముగా ఆలోచించుటకు శోధించబడి మరియు చెరిపివేయబడెనను ఏకైక భయము క్రింద ప్రేరేపించబడినవారు, అతడు ఇశ్రాయేలీయుల మందిరము కొరకు అర్పణలలో స్వచ్ఛంద పాలుపంపులపై ప్రతిబింబించాలి.

22 వచనములోనున్న "అందరు" అనే పదము **స్త్రీలను** ఎవరైతే, పురుషులతో పాటుగా, వారి బంగారు ఆభరణములను ఇచ్చెను అని ప్రత్యేకముగా చేర్చును (35:22). "జ్ఞాన హృదయముగల" స్త్రీలు ఈ పనికి ఇచ్చుటకు పదార్థములను కూడా తయారుచేసెను (35:25, 26). ఇచ్చుటకు స్త్రీలు ఒక అర్పణను కలిగియుండెను, మరియు వారు దానిని చేసెను. ఇది "అందరు" చేయగలిగిన మరియు పాలుపంపులు చేసిన ఒక అర్పణ.

**వచనములు 22-28.** ఈ క్రింది పటములో అర్పణలు తెచ్చినవారు మరియు వారు ఏమి తెచ్చెనో సంగ్రహించబడెను.

| **ఇచ్చినవారు** | **బహుమానములు** | **లేఖనము** |
|---|---|---|
| పురుషులు మరియు స్త్రీలు | బంగారు ఆభరణాలు | 35:22 |
| పురుషులు | వర్ణ వస్త్రములు మరియు తోళ్లు | 35:23 |
| ప్రతివారు | వెండి మరియు ఇత్తడి | 35:24 |
| ప్రతి పురుషుడు | తుమ్మ కఱ్ఱ | 35:24 |
| స్త్రీలు | సన్ననార నూలు | 35:25, 26 |
| ప్రధానులు | రత్నాలు, సుగంధము, తైలము | 35:27, 28 |

ఫలితము ఏదనగా దేవుడు అడిగిన అన్నియు వివిధ రకములైన పదార్థములు

ఇవ్వబడెను (35:5-9 చూడుము).

**వచనము 29.** ఆ భాగమును ఒక సారాంశ వాక్యముతో రచయిత ముగించెను: **ఇశ్రాయేలీయులు . . . ఎవరి హృదయములు వారిని ప్రేరేపించెనో వారందరు యెహోవాకు అర్పణములను తెచ్చిరి.** దేవుని యొక్క ఆజ్ఞలకు వారి విధేయతను మరియువారి గొప్ప ఔదార్యతను ప్రకాశింపజేయును.

అడుగవలసి వచ్చిన ఒక ప్రశ్న ఏదనగా: ఇశ్రాయేలీయులు ఎందుకు చాలా ఉదారముగా ఉండెను? వారి కథ తెలిసిన వారెవరైనా ఇప్పటి వరకు వారు మరచిపోయి, కృతజ్ఞతలేని మరియు తిరుగుబాటుగా ఉండెనని తెలియును. అకస్మాత్తుగా, ఎందుకు, వారు చాలా ఉదారముగా మరియు యెహోవాకు ఇచ్చుటలో ఔదార్యము కలిగియుండెను? బహుశా దాని సమాధానము వారి ఇటీవలి అనుభవములో కలిగియుండెను. వారు దేవునికి వ్యతిరేకముగా తిరుగుబాటుచేసెను మరియు వారి తిరుగుబాటుతనమునకు వారు శిక్షించబడెను. మరింత గణనీయంగా, వారినందరినీ పరిత్యజించునని దేవుడుబెదిరించెను. వారు నరకము యొక్క అంచుల వరకు మరియు కేవలం దాని మంటలను తప్పించుకొని యుండెను. దేవుడు వారిని క్షమించిన తరువాత కూడ, ఆయన తన సన్నిధిని వారినుండి తొలగించునని ఆయన భయపెట్టెను. అయినను ఆయన వారికి ఒక గొప్ప అవకాశము వ్యాపింపజేసెను: ఆయన, ఆ ప్రభావములో, ఒకవేళ వారు ఆయనకు ఒక గృహమును నిర్మిస్తే,అప్పుడు ఆయన వారితో నివసించును. అప్పుడు, వారు అర్పించుటకు సంతోషించుట, ఆశ్చర్యము కాదు! ప్రజలు నరకపు కోరల నుండి లాగబడి మరియు వాగ్దాన పరలోకమును బట్టి బహుశ కృతజ్ఞతగా మరియు ఉదారతగా యుండెను.

## నిర్మాణ కూలీలు (35:30-35)

**[30-33]మరియు మోషే ఇశ్రాయేలీయులతో ఇట్లనెను - చూడుడి; యెహోవా ఊరు కుమారుడును హూరు మనుమడునైన బెసలేలును పేరుపెట్టి పిలిచి విచిత్రమైన పనులను కల్పించుటకును బంగారుతోను వెండితోను ఇత్తడితోను పనిచేయుటకును, రత్నములను సానబెట్టి పొదుగుటకును చెక్కుటకును, విచిత్రమైన పనులన్నిటిని చేయుటకును వారికి ప్రజ్ఞా వివేక జ్ఞానములు కలుగునట్లు దేవుని ఆత్మతో వాని నింపియున్నాడు. [34]అతడును దాను గోత్రికుడును అహీసామాకు కుమారుడైన అహోలీయాబును ఇతరులకు నేర్పునట్లు వారికి బుద్ధి పుట్టించెను. [35]చెక్కువాడేమి చిత్రకారుడేమి నీలధూమ్ర రక్తవర్ణములతోను సన్ననారతోను బుటాపనిచేయువాడేమి నేతగాడేమి చేయు సమస్తవిధములైన పనులు, అనగా ఏ పనియైనను చేయువారియొక్కయు విచిత్రమైన పని కల్పించు వారియొక్కయు పనులను చేయునట్లు ఆయన వారి హృదయములను జ్ఞానముతో నింపియున్నాడు.**

**వచనములు 30-35. యెహోవా మోషేకు** గుడార నిర్మాణమునకు సంబంధిన ఆదేశాలనుఎవరైతే ఆ నిర్మాణమును నడపించవలెనో ఆ పురుషులకు పేర్లు పెడుతూముగించెను (31:1-6 పై వ్యాఖ్యలను చూడుము). నిర్మాణము ప్రారంభమునకు

సిద్ధమగుచుండగా, దేవుని యొక్క మాటలను మోషే ప్రజలకు మరల తిరిగి, ఆ పనిని **బెసలేలు** పర్యవేక్షణ చేయునని వారికి చెప్పెను (36:1, 2; 37:1; 38:22, 23).

బెసలేలు ఈ పని కొరకు అర్హతపొందెను ఎందుకనగా అతడు ఒక నైపుణ్యుడు మరియు బహుముఖవృత్తి నిపుణుడు, నిర్మాణము సంపూర్తి చేయుట కొరకు అవసరమైన సమస్త భాగములలో పనిచేయుటకు ప్రతిభావంతుడు. అయితే, అతని నైపుణ్యత, అతని సొంత క్రియల వలన కాదు, అది **దేవుని ఆత్మ** నుండి వచ్చి, **విచిత్రమైన పనులన్నిటిని** చేయుటకు **ప్రజ్ఞా వివేక జ్ఞానములు** కలిగెను. “దేవుని యొక్క ఆత్మ” చేత **నింపబడుట** అనే ఆలోచన ఏదనగా బెసలేలు తాను చేయునది చేయుటకు దేవుడు అధికారము నిచ్చెను.

**అహోలీయాబు** బెసలేలునకు సహకారముగా దేవునిచే అధికారమీయబడెను. వారి పని, స్పష్టంగా, మూడు విషయాలను కలిగియుండెను: (1) శిల్పుల యొక్క పని చేయుట కొరకు - వాస్తవానికి మందిరములోని కొన్ని వస్తువులను తయారుచేయుటకు. (2) **బోధించుటకు -** స్పష్టముగా వారు చేయకలిగిన నిపుణత గల పని చేయుటకొరకు ఇతరులకు బోధించుట.[5] (3) పనిని పర్యవేక్షించుటకు. బహుశా పనిలో చాలా వరకు ఇతరులు చేసెను (35:10; 36:1, 8 చూడుము). బెసలేలు మరియు అహోలీయాబు పని ఏమిటంటే పని క్రమముగా జరుగునట్లు చేయుట, అది పూర్తియగు వరకు ఆ పనిని పర్యవేక్షించుట. ఆ నిర్మాణమును వారు పర్యవేక్షించుట వలన, బెసలేలు (అహోలీయాబు అతని సహాయకునిగా ప్రస్తావించబడెను) “యెహోవా మోషేకు ఆజ్ఞాపించినదంతయు” చేసెనని చెప్పబడెను (38:22, 23).

## అన్వయము

### దేవుని యొక్క మందిరము నిర్మించుట, భాగము 1 (35:1-36:7)

నిర్గమకాండము 25 నుండి పుస్తకం చివరి వరకు, ఇశ్రాయేలీయుల యొక్క పని ఏమిటంటే - దేవుని యొక్క గృహము, ఆయన నివాస స్థానమునైన, గుడారమును నిర్మించుట. ఇదే విధముగా, ఈ రోజు క్రైస్తవుని యొక్క పని కేవలం వ్యవసాయం, వ్యాపారం, పాఠశాల బోధన, లేకజీవనం కొరకు ఏదైనా అతడు చేయును. అతడు సంఘమును నిర్మించుటలో కూడా బిజీగా ఉండాలి (ఎఫెసీ. 4:11, 12; 1 కొరింథీ. 3:9, 10), ఏదైతే దేవుని నివాస స్థలము (1 కొరింథీ. 3:16) - ఆయన గృహము (1 తిమోతి 3:15), ఆయన దేవాలయము (ఎఫెసీ. 2:19-22).

దేవుని యొక్క గృహమును నిర్మించుటలో మనము ఎలా విజయం సాధించగలము? గుడారమును విజయవతముగా నిర్మించిన దేవుని యొక్క ప్రజల ఉదాహరణను అనుసరించుట ద్వారా. వారిలో అనేకమందికి “బుద్ధిపుట్టెను” గనుక వారు సఫలమైరి (35:5). ఒక బుద్ధి పుట్టిన హృదయము ఈరోజు సంఘ నిర్మాణమునకు మరియు సంఘ అభివృద్ధికి మూలము వలె ఉండును. ప్రేరేపింపబడిన హృదయములు ఇశ్రాయేలీయులను గుడారము నిర్మాణమునకు అర్పణ లిచ్చుటకు నడిపించెను. వారి

అర్పణ మనకు నాలుగు విధములుగా ఒక ఉదాహరణ.

*వారు స్వచ్ఛందముగా ఇచ్చెను.* యెహోవా ప్రతి వ్యక్తిని ఒక "ప్రేరేపింపబడిన హృదయముతో" "యెహోవాకు అర్పణగా: బంగారము, వెండి, మరియు ఇత్తడి" ఏదైనా తీసికొని రమ్మని పిలచెను (35:5). ప్రజలు ఇంకా తీసికొని రాగలిగితే ఆ ఇతర వస్తువుల జాబితాను కూడా చెప్పెను (35:6-8). ప్రతి ఒక్కరు అతడు లేక ఆమె కలిగినది గుడార నిర్మాణములో ఉపయోగించుటకు తీసికొని రావలెను. ప్రజలు కట్టుబడి యుండెను.

ఇశ్రాయేలు ప్రజలు మనఃపూర్వకముగా తెచ్చిన ఈ అర్పణలు ఆకట్టుకొనెను. ఈ వాక్యభాగము వారి దాతృత్వమును వారు కలిగియున్న ఆశగల హృదయములకు ఆపాదించి, వారు ఇవ్వాలి కాబట్టి ఇవ్వలేదుగాని, వారి ఆత్మలు కదిలించబడుట వలన ఇచ్చారు అని పదే పదే తెలియజేస్తుంది (35:21, 22, 26, 29).

*వారు ఇచ్చుట యందు ఐక్యత కలిగియుండిరి.* ప్రజలు పాలుపంచుకొనిన విధానము ఆకట్టుకొను విధంగా ఉన్నది. అర్పణ కొద్దిమంది చేతనే కాదు గాని, అనేకమంది చేత ఇవ్వబడెను. వాక్యము "అందరు" ప్రజల యొక్క పాలుపంపులను విశదీక రించును. వారిలో ఇచ్చినవారుగా జాబితా చేయబడిన వారు ఎవరనగా "ఎవని హృదయము వాని రేపెనో" (35:21), "స్త్రీలుగాని పురుషులుగాని ఎవరెవరి హృదయములు వారిని ప్రేరేపించెనో" (35:22), "ప్రతి పురుషుడు, ఎవనియొద్ద నీల ధూమ్ర రక్తవర్ణములు, సన్నినార మేకవెండ్రుకలు యుండెనో" (35:23), "వెండి అర్పణగా ఇవ్వగలిగిన ప్రతిఒక్కరు" (35:24), "వివేక హృదయము గల స్త్రీలందరు" (35:25), "ఏ స్త్రీలు జ్ఞాన హృదయము గలవారై ప్రేరేపింపబడెనో" (35:26), "ప్రధానులు" (35:27), మరియు "ఇశ్రాయేలీయులలో పురుషులేమి స్త్రీలేమి తెచ్చుటకు ఎవరి హృదయములు వారిని ప్రేరేపించెనో" (35:29) వారందరును తెచ్చిరి.

*వారు సంతోషముగా ఇచ్చిరి.* అర్పణలలో రకములు కూడా ఆకట్టుకొనెను. కొందరు బంగారము ఇచ్చిరి, ఇతరులు వెండి లేక ఇత్తడి ఇచ్చిరి. కొందరు వస్త్రములు లేక తోళ్లు లేక తుమ్మకట్టి వారికి కలిగినది ఇచ్చిరి. కొందరు ప్రశస్తమైన లేక సగ ప్రశస్తమైన రత్నములు, సుగంధద్రవ్యములు, లేక తైలము ఇచ్చిరి. కొందరు దేవుడు వారి కిచ్చిన నైపుణ్యతను వాడి గుడారము నిర్మాణమునకు అవసరమైన వస్త్రమును చుట్టుటకు ఇచ్చిరి. ప్రతి ఒక్కరు వారి హృదయములు వారిని కదిలించిన రీతిగా, అతడు లేక ఆమె వారి సొంత సామర్థ్యమునకు తగినట్లుగా ఇచ్చిరి.

*వారు ఉదారముగా ఇచ్చిరి.* ఇశ్రాయేలీయులచే ఇవ్వబడిన మొత్తము అతి ప్రాముఖ్యముగా ఆకట్టుకొనెను. నిర్గమకాండము 36:2-7 వారు వారి అర్పణలను ఎవరైతే అసలైన నిర్మాణము చేయుచుండెనో వారికి నిర్మాణమునకు సమయము మిగలనంతగా ప్రజలు కొనసాగించెనని చెప్పును. ప్రజలు తీసికొని వచ్చుచున్న అర్పణలను స్వీకరించుటకు సమయము నంతయు వారు గడుపుచుండెను. చివరికి, పనివారు మోషేతో సమస్య గూర్చి మాటలాడెను, మరియు మోషే ప్రజలను తీసికొని వచ్చుట ఆపివేయమని అడుగవలసి వచ్చెను. వారు అర్పణలు చాలా ఉదారముగా ప్రజలను ఆపివేయుమని చెప్పులాగున ఉండెను! వారి ఔదార్యము తరువాత ఇవ్వబడినవివరణ నుండి కూడా, గుడారము యొక్క నిర్మాణమునకు ఎంత

ఇవ్వబడెను మరియు ఎంత వాడబడెను తెలుపుచు, స్పష్టముగా ఉండెను (38:21-31).

*ముగింపు.* ఒకవేళ సంఘము ఈరోజు - ఆత్మీయముగా మరియు సంఖ్యానుగుణముగా పెరగవలనంటే - దాని సభ్యులు ఔదార్యముగా ఇచ్చుటకు ప్రేరేపించబడవలెను. దేవుడు మనలను ఇశ్రాయేలీయులు ఇచ్చిన విధముగా ఇవ్వవలెనని కోరుచుండెను. ఆయన మనలను ప్రేరేపింపబడిన హృదయములతో, ఉత్సాహముగా ఇవ్వవలెనని కోరుచుండెను (2 కొరింథీ. 9:7). ఆయన మనమందరము విరాళము ఇవ్వవలెనని కోరుచుండెను (1 కొరింథీ. 16:1, 2); ఇవ్వడం అనేది కేవలం చాలా ధనము గలిగిన వారు మాత్రమే చేయవలసినది కాదు. ప్రతిఒక్కరు ఇవ్వాలి మరియు ఇవ్వగలరు. ప్రతివాడు "అతడు వర్ధిల్లిన కొలది" మనకు కలిగినది ఇవ్వవలెనని దేవుడు కోరుచుండెను (1 కొరింథీ. 16:2). లూకా 21:1-4లో విధవరాలు "రెండు కాసుల"ను ఒక ప్రేరేపింపబడిన హృదయముతో త్యాగపూరితముగా ఇచ్చినవి, సమృద్ధిలోనుండి దేవునికి ఇవ్వబడిన ధనిక బహుమతులంత ప్రశస్తము. ఈ అర్పణ ఒకవేళ యేసు విస్తరించుటకు ఒక కొన్ని రొట్టె ముక్కలు కావచ్చు, ఆయన ఎక్కుటకు ఒక గాడిద కావచ్చు, ఆయనను అభిషేకించుటకు ఒక విలువైన అత్తరు బుడ్డి కావచ్చు, దేవుడు మనము ఆయనకు ఏమి ఇవ్వగలిగినను ఆయన దానిని స్వీకరించుటకు సంతోషించును. సంఘమును నిర్మించుటకు ప్రతి సభ్యుడు ఔదార్యముగా మరియు ఉదారముగా ఇవ్వవలెను.

దేవుడు ఆమోదించే ఏకైక అర్పణ విధానము ఏదనగా స్వచ్ఛందము, ఉదారము, ఔదార్యము, త్యాగపూరిత అర్పణలు. మనము పిసినారి ప్రజల పిసినారితనముతో మనము ఇచ్చేదానిని పోల్చుటకు సిద్ధపడవచ్చును. బదులుగా, బైబిలులో మనము చదివే ఉదారమైన అర్పణలచేత సరిపోల్చుకొనవలెను. దేవుడు తన కుమారుని ఇచ్చిరి (యోహాను 3:16). యేసు పరలోకమును విడిచిపెట్టి, భూలోకమునకు వచ్చి, మరియు మరణించెను (2 కొరింథీ. 8:9; 9:15 చూడుము). జ్ఞానులు యేసునకు విలువైన బహుమతులను ఇచ్చిరి (మత్తయి 2:11). మరియ యేసును మిక్కిలి విలువగల అత్తరుతో అభిషేకించెను (యోహాను 12:3). ఆది క్రైస్తవులు ఇతరుల యొక్క అవసరతలను తీర్చుట కొరకు వారి ఆస్తులను అమ్మివేసెను (అపొ. 2:44, 45). మాసిదోనియా సంఘముల యొక్క ఔదార్యత గుర్తించదగినది (2 కొరింథీ. 8:1-5). అలాగే మనకు ఎవరైతే "అర్పణ తేకుండా ఆజ్ఞాపింపబడిన" ఇశ్రాయేలీయుల ఉదాహరణ ఉన్నది (నిర్గమ. 36:6).

మన యొక్క అర్పణ ఈ ఉదాహరణలతో ఎలా పోల్చబడును? ఇశ్రాయేలీయులు మరియు ఇతరులు చేసినవి బైబిలులో కనుగొనబడినట్లు, మనము ఔదార్యముగా ఇచ్చుచున్నామా? వారికంటే ఎక్కువగా మరింత ఇచ్చుటకు సిద్ధముగా ఉన్నామా? అపవాది అతని పని జరిగించుట కొరకు ఎల్లప్పుడు సమృద్ధిగా మొత్తముకలిగియుండును. ప్రశ్న ఏమిటంటే, దేవుని యొక్క సంఘము ఆయన పని జరిగించుటకు తగినంత కలిగియున్నదా? సంఘమును కట్టుటకు మనము ఔదార్యముగా ఇచ్చుదమా?

## దేవుని ప్రజలు ఇచ్చుటకు హృదయముగలవారు (35:5)

35వ అధ్యాయములో, నిర్గమకాండములో నున్న ఇతర ఇతర వాక్యభాగాలలో వలె, ఇశ్రాయేలు మతము ప్రజల యొక్క హృదయములను, మనస్సులను, మరియు వైఖరులను కలిగియున్నదనే ఆధారము బైబిలు ఇచ్చును. నిజానికి, గుడారము నిర్మించవలసిన సమయము వచ్చినప్పుడు, దేవుడు చేసిన దానిని బట్టి వారి హృదయములలో వారు చాలా కృతజ్ఞతతో నుండి దాని నిర్మాణమునకు వారు ప్రేరేపింపబడిన హృదయముల నుండి ఉదారముగా ఇచ్చిరి. క్రొత్త నిబంధన మతము కూడా "హృదయము నుండి" కావచ్చును (రోమా. 6:17, 18). ఇప్పుడు, అప్పటి వలె, దేవుడు తన పిల్లలను ఏదో కేవలం ఉద్రేకపూర్వకముగా వెళ్లుట కోరుకొనుట లేదు; హృదయము నుండి ఆయన అడిగేది మనము చేయవలెనని ఆయన కోరుచుండెను.

---

సూచనలు

[1]ఈ భాగములో, సెప్టుజెంట్ గ్రంథ వాక్యము హెబ్రీ గ్రంథ వాక్యము నుండి వ్యత్యాసముగా నుండును. హెబ్రీ గ్రంథ వాక్యము ఒక మంచి చర్చ కొరకు దేనిలోనైతే దాని గొప్పదనము ఎత్తిచూపబడును, see Wilbur Fields, *Exploring Exodus*, Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1976), 769-72. [2]Umberto Cassuto, *A Commentary on the Book of Exodus*, trans. Israel Abrahams (Jerusalem: Magnes Press, 1997), 453. [3]Peter Enns, *Exodus*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2000), 546. [4]Cassuto, 456. [5] వారికి "ఈ ఇద్దరు నైపుణ్య శిల్పులతో పని చేయువారిని తర్ఫీదు మరియు నడిపించు సహాపనివారు యొక్క ఒక సామర్థ్యత" వారికి ఇవ్వబడెను. (Walter C. Kaiser, Jr., "Exodus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers* [Grand Rapids, Mich.: Zondervan, 1990], 490.)